ಒಟ್ಟು ಮುದ್ರಿತ ಪುಟಗಳ ಸಂಖ್ಯೆ : 12 ]
Total No. of Printed Pages : 12 ]
ಒಟ್ಟು ಪ್ರಶ್ನೆಗಳ ಸಂಖ್ಯೆ : 48 ]
Total No. of Questions : 48 ]

**ಸಂಕೇತ ಸಂಖ್ಯೆ : 85-L**

**Code No. : 85-L**

# C

**CCE PF**
**CCE PR**
**NSR & NSPR**

Question Paper Serial No. **302**

ಇಲ್ಲಿಂದ ಕತ್ತರಿಸಿ

TEAR HERE TO OPEN THE QUESTION PAPER
ಪ್ರಶ್ನೆಪತ್ರಿಕೆಯನ್ನು ತೆರೆಯಲು ಇಲ್ಲಿ ಕತ್ತರಿಸಿ

Tear here

## ವಿಷಯ : ಸಮಾಜ ವಿಜ್ಞಾನ

## Subject : SOCIAL SCIENCE

**(ತೆಲುಗು ಮಾಧ್ಯಮ / Telugu Medium)**

**(ಖಾಸಗಿ ಅಭ್ಯರ್ಥಿ & ಪುನರಾವರ್ತಿತ ಖಾಸಗಿ ಅಭ್ಯರ್ಥಿ / ಎನ್.ಎಸ್.ಆರ್. & ಎನ್.ಎಸ್.ಪಿ.ಆರ್.)**

**(Private Fresh & Private Repeater / NSR & NSPR)**

ದಿನಾಂಕ : 06. 04. 2022 ] [ Date : 06. 04. 2022
ಸಮಯ : ಬೆಳಗ್ಗೆ 10-30 ರಿಂದ ಮಧ್ಯಾಹ್ನ 1-45 ರವರೆಗೆ ] [ Time : 10-30 A.M. to 1-45 P.M.
ಗರಿಷ್ಠ ಅಂಕಗಳು : 100 ] [ Max. Marks : 100

*విద్యార్థులకు సాధారణ సూచనలు :*

1. ఈ ప్రశ్నపత్రిక లక్ష్యాత్మక మరియు విషయాత్మక 48 ప్రశ్నలు కల్గియున్నది.
2. ఈ ప్రశ్నపత్రికను రివర్స్ జాకెట్‌తో సీల్ చేయడమైనది. పరీక్ష ప్రారంభ సమయం కాగానే ప్రశ్నపత్రిక కుడివైపున చింపి తెరువవలెను. ప్రశ్నపత్రికలోని పుటలన్నియూ సరిగ్గావున్నాయా అని పరీక్షించండి.
3. లక్ష్యాత్మక మరియు విషయాత్మక విధానపు ప్రశ్నలకు ఎదురుగా ఇవ్వబడిన సూచనలను అనుసరించండి.
4. కుడివైపు మార్జిన్‌లో ఇవ్వబడిన అంకెలు ప్రశ్నలకు కేటాయించబడిన గరిష్ఠ అంకములు / మార్కులను సూచించును.
5. ప్రశ్నపత్రికకు జవాబు రాయుటకు కేటాయించిన గరిష్ఠ సమయాన్ని ప్రశ్నపత్రిక పైభాగంలో సూచించడమైనది. అందులో ప్రశ్నపత్రిక చదవటానికి కేటాయించిన 15 నిమిషాల సమయం కూడా కల్గియున్నది.

**I.** ప్రతి అసంపూర్ణ వాక్యం / ప్రశ్నకు నాలుగు ప్రత్యామ్నాయ జవాబులున్నాయి. అందులో ఒక్కటి మాత్రమే సరైన జవాబు. ఆ సరైన జవాబును ఎన్నుకొని, క్రమాక్షరంతో పాటు సంపూర్ణ జవాబును రాయండి : **8 × 1 = 8**

1. భారతదేశం మరియు యూరప్ మధ్య నూతన జలమార్గాన్ని కనిపెట్టినవారు

   (A) కోలంబస్

   (B) వాస్కోడి గామా

   (C) ఆల్మెడ

   (D) ఆల్బుకర్క్

2. అలి సోదరులు జరిపిన ఉద్యమం

   (A) సహాయ నిరాకరణోద్యమం

   (B) ఖిలాఫత్

   (C) శాసనోల్లంఘనోద్యమం

   (D) క్విట్ ఇండియా

3. ప్రపంచంలోని ఏ శక్తి కూటమికి చేరని నీతి

(A) అలీన

(B) వర్ణభేద నీతికి వ్యతిరేకం

(C) వర్తక స్థావరాల అధికారానికి వ్యతిరేకం

(D) నిశ్శస్త్రీకరణం

4. వీటిలో సంభావన రహిత శ్రమకు ఒక ఉత్తమ ఉదాహరణం

(A) దాది

(B) ఉపాధ్యాయురాలు

(C) గృహిణి

(D) పోలీస్

5. డా. బి.ఆర్. అంబేడ్కర్‌గారు ప్రారంభించిన పత్రిక

(A) కేసరి

(B) మూకనాయక

(C) మరాఠా

(D) బాంబె సమాచార్

6. నాగార్జున సాగర్ అభయారణ్యం ఉన్న రాష్ట్రం

(A) కర్నాటక

(B) కేరళ

(C) ఉత్తర ప్రదేశ్

(D) తెలంగాణ

7. భారతదేశంలో మూడు దశల పంచాయతిలను ఉనికిలోనికి తెచ్చిన రాజ్యాంగంలోని సవరణ

(A) 24 వ

(B) 42 వ

(C) 73 వ

(D) 92 వ

8. బ్యాంకులో రోజుకు ఎన్ని సార్లైన లావాదేవీలు జరుపబడు ఖాతా

(A) పొదుపు ఖాతా

(B) కరెంట్ (ప్రస్తుత) ఖాతా

(C) ఆవర్తనా జమ ఖాతా

(D) నిశ్చిత జమ ఖాతా

**II.** ఈ కింది ప్రశ్నలకు ఒక్కొక్క వాక్యంతో జవాబు రాయండి : **8 × 1 = 8**

9. వెల్లెస్లి ఎందుకు తన పదవికి రాజీనామా చేసి ఇంగ్లాండ్‌కి వెళ్ళిపోయాడు ?

10. భారతదేశ మొదటి రాష్ట్రపతి ఎవరు ?

11. ప్రతి సంవత్సరం మానవ హక్కుల దినోత్సవాన్ని ఎప్పుడు ఆచరిస్తారు ?

12. జనమంద అనగానేమి ?

13. పశ్చిమ మరియు తూర్పు కనుములు ఎక్కడ కలుస్తాయి ?

14. నదీముఖజ భూములలో కనబడు అరణ్యాల రకం ఏది ?

15. జాతీయాదాయం అనగానేమి ?

16. 'విప్రో సాంకేతికజ్ఞాన' సంస్థ స్థాపకులు ఎవరు ?

**III.** ఈ కింది ప్రశ్నలకు *రెండు* నుండి *నాలుగు* వాక్యాలలో జవాబు రాయండి : **18 × 2 = 36**

17. బక్సార్ యుద్ధ పరిణామాలేవి ?

18. సైన్య సహకార పద్ధతియొక్క నిబంధన లేవి ?

19. పంచశీల తత్వాలు ఏవి ?

లేదా

మానవ హక్కుల ప్రతిపాదనకు భారతదేశం జరుపుతున్న పోరాటాలను వివరించండి.

20. అసంఘటిత కార్మికులు ఎదుర్కొంటున్న సవాళ్ళలను పట్టీచేయండి.

లేదా

ఏవైన నాలుగు పర్యావరణ ఉద్యమాలను పేర్కోనండి.

21. భారతదేశ శీతోష్ణస్థితి యొక్క ప్రముఖ ఋతుకాలాలేవి ?

22. మట్టి కోతకు కారణాలేవి ?

23. వసతి యోజనాలను తెల్పండి.

24. వినియోగదారుని సంరక్షణా చట్టంలోని ఉద్దేశ్యాలేవి ?

25. ప్లాసి యుద్ధానికి కారణాలేవి ?

26. అనిబెసెంట్ సంస్కరణాలేవి ?

27. 1857 నాటి తిరుగుబాటుకు సైనిక కారణాలను తెల్పండి.

28. నిరుద్యోగ నివారణకు అవసరమైన విధానాలేవి ?

29. రెండవ ప్రపంచయుద్ధం తర్వాత ఎదురైన ముఖ్య సమస్యలేవి ?

30. సామాజిక స్తర వ్యవస్థ యొక్క లక్షణాలేవి ?

31. భారతదేశ ప్రముఖ నైసర్గిక విభాగాలేవి ?

32. భారతదేశంలో వ్యవసాయం యొక్క ప్రాముఖ్యత ఏమి ?

33. అభివృద్ధి ప్రక్రియలను వివరించండి.

34. వినియోగదారుల శోషణకు కారణాలేవి ?

**IV.** ఈ కింది ప్రశ్నలకు ఆరు వాక్యాలలో జవాబు రాయండి : **9 × 3 = 27**

35. భారతదేశంలో ఆంగ్ల విద్య యొక్క పరిణామాలేవి ?

36. ఆర్య సమాజం ఉద్దేశాలేవి ?

*లేదా*

భారతదేశం స్వాతంత్ర్యం పొందిన సమయంలో ఎదుర్కొన్న సమస్యలేవి ?

37. భారతదేశ ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామం వైఫల్యానికి కారణాలేవి ?

38. రష్యాతో భారతదేశ సంబంధాలను వివరించండి.

39. భారతదేశంలో అస్పృశ్యతా నివారణకు ఉన్న చట్ట పరమైన చర్యలను రాయండి.

40. పరిశ్రమల స్థానికీకరణాన్ని నిర్ణయించు అంశాలను తెల్పండి.

*లేదా*

తుఫానుల పరిణామాలను పట్టీచేయండి.

41. రవాణా యొక్క ప్రాముఖ్యతను వివరించండి.

42. భారతదేశంలో ప్రస్తుతం ఉన్న లింగతారతమ్యాల ఆయామాలను గుర్తించండి.

లేదా

భారతదేశంలో అలవరచుకున్న పంచాయితిరాజ్ సంస్థల లక్షణాలను వివరించండి.

43. బ్యాంకు యొక్క కార్యాలేవి ?

లేదా

ఆర్థిక అభివృద్ధిలో పారిశ్రామికవేత్తల పాత్ర ఏమి ?

V. ఈ కింది ప్రశ్నలకు ఎనిమిది వాక్యాలలో జవాబు రాయండి : **4 × 4 = 16**

44. దోండియా వాఘ్ ఆంగ్లేయుల వ్యతిరేకంగా ఎలా పోరాడారు ?

లేదా

స్వాతంత్ర్య పోరాటంలో అతివాదుల పాత్రను వివరించండి.

45. భారతదేశ స్వాతంత్రోద్యమంలో సుభాష్‌చంద్రబోస్ పాత్ర ఏమి ?

46. భారతదేశంలో మహిళల హోదా ఉత్తమ పరచడానికి చేపట్టిన చర్యలేవి ?

47. భారతదేశంలో అనుసరించు వ్యవసాయ విధానాలను పట్టీచేయండి.

**VI.** 48. భారతదేశ పటమును గీచి, దానిలో కింది వాటిని గుర్తించండి : **1 + 4 = 5**

a) $23\frac{1}{2}^{o}$ ఉత్తర అక్షాంశం

b) భాక్రా–నంగల్

c) కావేరి నది

d) ముంబై

*అంధ విద్యార్థులకు మాత్రం ఈ పర్యాయ ప్రశ్న : (ప్రశ్న సంఖ్య* ***48*** *కు బదులుగా)*

వివిధోద్దేశ నదీలోయల పథకాల ప్రముఖ ఉద్దేశాలేవి ? **5**